
Visit us @ http://epaper.suryaa.com



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శుక్రవారం, 31 మే 2024 , పేజీలు: 02


## నకిలీ విలేఖరులు మాకొద్దు బాబోయ్...!!

♦ పంట చేనులకు రైతులు మట్టిని తరలిస్తున్న క్రమంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న విద్యా అర్హత లేని విలేకర్లు.

**బీబీపేట, మే 30, సూర్య మేజర్ న్యూస్ :**

మండలం కేంద్రంలో బీబీ పేట మండల రైతులు గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో నకిలీ విలేఖరు తో నానా అవస్థలు పడుతున్నామని, అక్షరం ముక్క రాని అనామకుడు విలేఖరి ఎలా అవుతాడని, చెరువు నుండి మట్టిని తరలిస్తున్న రైతులను ఇబ్బందులు పెడుతున్నాడని రైతులు మీడియాతో తెలపడం జరిగింది. ఇదే కాకుండా పదవిని అడ్డం పెట్టుకొని వ్యాపాంస్తులను బెదిరింపులకు గురి చేస్తున్నాడని రైతులు తెలపడం జరిగింది. ఇప్పటికైనా మానుకోకపోతే రైతులందరము ఈ నకిలీ విలేఖరి ఇంటి ముందు ధర్నా చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామని రైతులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు పరకాల రవి, యాడారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు లింగం, కోనాపూర్ గ్రామ అధ్యక్షుడురాజు, కొమ్ము రవి యూత్ అధ్యక్షుడు, మాందాపూర్ ఉపాధ్యక్షుడు రొడ్డ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తలారి ప్రశాంత్, చెప్పాల ప్రవీణ్,హీరోల రాకేష్, గోత్రాల స్వామి మండల రైతులు అందరూ పాల్గొన్నారు.



## పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి.

### సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ



**లింగంపేట్, మే 30 సూర్య, మేజర్ న్యూస్**

రానున్నది వర్షాకాలం అని, వర్షాలు పడకముందే పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఎంపీపీ గరీబున్నీసా బేగం అధికారులను ఆదేశించారు. గురువారం లింగంపేట్ మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి భవనంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న పారిశుధ్యం త్రాగినీటిపై ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. ఈదురు గాలులకు దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను తొలగించి నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. ఐలాపూర్ కట్టపైన చీకటిలో ప్రజలు ఇబ్బందులు పడుతూ నడుస్తున్నారని వెంటనే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తే వీధి దీపాలు ఏర్పాటు చేసుకుంటామని ఎంపిటిసి దేవేందర్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పదవ తరగతి పరీక్షల్లో లింగంపేట్ మండలానికి 95 శాతం రిజల్ట్ వచ్చిందని ఆదర్శ పాఠశాలల్లో, మండలంలోని వివిధ పాఠశాలలో టాయిలెట్స్, తరగతి గదులలో మైనర్ రిపేర్లను త్వరలో పూర్తి చేస్తామని, ఐకెపి ద్వారా విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ అందజేయడం జరుగుతుందని ఎంఈఓ రామస్వామి తెలిపారు. పోల్కంపేట్ చౌదరి చెరువు మరమ్మతులకు 37 లక్షల మంజూరైనయని, కోడ్ ఉన్నందున పనులు చేపట్ట లేకపోతున్నామని, ఎన్నికల కోడ్ ముగియగానే పనులను అగ్రిమెంట్ చేసి పనులు మొదలు పెడతామని ఇరిగేషన్ ఏఈ అరుణ ప్రభ పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన అనుబంధ పోషకాహారం అందిస్తున్నట్లు అంగన్వాడి సూపర్వైజర్ హారిక తెలిపారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్లు బస్సులు సరిగా స్టేజీల దగ్గర ఆపడం లేదని, నూతనంగా మరమ్మతులు చేసిన లింగంపేట్ బస్టాండ్ లో మరుగుదొడ్లు శుభ్రం చేయక బస్టాండ్ ను అపరిశుభ్రంగా ఉంచుతున్నారని ఆర్టీసీ అధికారిని నిలదీశారు. మిగతా వివిధ శాఖల అధికారులు వారు చేపట్టిన చేపడుతున్న పనులపై చదివి వినిపించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాఫీగా కొనసాగింది.వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి,లింగంపేట్ సింగిల్ విండో చైర్మన్ దేవేందర్ రెడ్డి, కోఆప్షన్ మెంబర్ బాబు జానీ, ఎంపీటీసీలు, ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు, ఏపీఎం సామంతుల శ్రీనివాస్, మిషన్ భగీరథ ఏఈ విష్ణువర్ధన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రణయ్, రోడ్ల భవనాల శాఖ ఏఈ రవితేజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని, వాటర్ వర్క్స్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే.

♦ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దు

♦ కామారెడ్డి మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

♦ వేసవి కాలం దాటే వరకు నీటి సమస్య ఉన్న కాలనీలకు వాటర్ ట్యాంకర్ ల ద్వారా ఉచితంగా సరఫరా చేయాలి

♦ కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 30, సూర్య మేజర్ న్యూస్ :**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని మరియు మున్సిపల్ వాటర్ వర్క్స్ కార్యాలయము ను కామారెడ్డి శాసన సభ్యులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అలాగే నీటి సమస్య, పారిశుధ్య సమస్య తో పాటు ఇతర సమస్యల గురించి ఆసుపత్రి డాక్టర్ లకు తెలిపి రోగులకు ఎలాంటి సమస్యలు ఉండొద్దు అని అన్నారు. అనంతరం మున్సిపల్ వాటర్ వర్క్స్ కార్యాలయంకి వెళ్లి సంబధిత అధికారులు, మున్సిపల్ కమిషనర్ లతో మాట్లాడుతూ., పట్టణంలో ఎక్కడ త్రాగు నీటి సమస్య రావద్దని



వేసవిలో నీటి ఎద్దడి నీ దృష్టిలో పెట్టుకొని ఎక్కడ సమస్య ఉన్నా వాటర్ ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా ఉచితంగా చేపట్టాలని తెలిపారు.


సూర్య విలేకరులు కావలెను

నిజామాబాద్ జిల్లా

స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గం, మండలం రిపోర్టర్స్ కావలెను.

కామారెడ్డి జిల్లా

కామారెడ్డి అర్బన్, బాన్సువాడ టౌన్, బాన్సువాడ రూరల్, ఎల్లారెడ్డి రూరల్, దోమకొండ, పెద్ద కొడపగల్, బీర్కూర్, నసరుల్లాబాద్, తాడ్వాయి, మద్నూర్, జుక్కల్, నాగిరెడ్డిపేట్

లో పనిచేయుటకు ఆసక్తి ఉన్నవారు దిగువన ఉన్న నెంబర్ కి సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబర్

జీ. సుధీర్ కుమార్

కామారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: 72070 10600

## చెరువు సొసైటీలలో ముదిరాజులకు అనుకూలంగా హైకోర్టు తీర్పు.

- హర్షం వ్యక్తం చేసిన ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింలు
- జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్

**ఎల్లారెడ్డి,30 మే, సూర్య మేజర్ న్యూస్ :**
ఎంతో కాలంగా వివాదలతో ఉంటూ రాష్ట్రంలోని వివిధ గ్రామాల్లో బెస్త వారున్న సొసైటీ లలో ముదిరాజ్ లకు నూతన సభ్యత్వాల నమోదుల్లో గాని కొత్తగా సొసైటీ ల ఏర్పట్లలో గల ఇబ్బందులపై గత నెల రాష్ట్ర హైకోర్టు ముదిరాజులకు అనుకూలంగా తీర్పు నివ్వడం కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు డాక్టర్ బట్టు విట్టల్ ముదిరాజ్ మరియు ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారికంగా నిపుణులతో కమిటీని ఏర్పాటు చేసి నివేదికను హైకోర్టు కు అందజేయాలని కోరారు. చెరువు సొసైటీలు నూతన సభ్యత్వాల విషయంలో ముదిరాజ్, బెస్త కులాల మధ్య నెలకొన్న ప్రతిష్టంబనపై రాష్ట్ర హైకోర్టు సమగ్రంగా విచారించి ముదిరాజులకు న్యాయం జరిగేలా చేసిందని వారు పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని వివిధ గ్రామాల్లో నూతన సొసైటీలు సభ్యత్వాలు విషయంలో ప్రతిస్థంభన తొలగిపోనుందని వారు తెలిపారు. ఈ అంశాన్ని పరిష్కరించేం దుకు రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి మరియు ప్రభుత్వ మత్స్యశాఖ కార్యదర్శి లు సమగ్ర నివేదికను అందించేలా తీర్పు నిస్తూ... ముదిరాజులకు న్యాయం జరిగేలా హైకోర్టు చొరవ చూపిందని, ఈ తీర్పుతో రాష్ట్ర వ్యాప్తంగా మత్స్య వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న పేద బలహీన ముదిరాజులకు న్యాయం జరుగుతుందని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కమిటిని ఏర్పాటు చేసి హైకోర్టు కు నివేదిక అందించి ముదిరాజ్ లకు న్యాయం జరిగేలా చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన



ముదిరాజ్ లు చేపలు పట్టడమే ప్రధాన వృత్తి పై లక్షల కుటుంబాలు జీవిస్తున్నారని అన్నారు. రాష్ట్ర స్థాయిఅధికారుల,నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి హైకోర్టు కు నివేదిక ఇస్తే ముదిరాజ్ లకు ఉపాది కలిగించిన వారు అవుతారని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ లకు ఇచ్చిన హామీ మేరకు బి సి డి నుండి బి సి ఏ కు మార్చాలని, జీవో ఎంఎస్ 15 ను వెంటనే అమలులోనికి తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలాని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ లందరు ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ముదిరాజ్ మహాసభ నాయకులు పురపాలక చైర్మన్ కుడుములు సత్యం.ప్యాలాల రాములు ముదిరాజ్, మర్రి బలకిషన్ ముదిరాజ్, ముదిరాజ్, డైరెక్టర్ మర్రి ప్రకాష్ ముదిరాజ్ , మాజీ సర్పంచ్ లు సాయిరాం ముదిరాజ్, ఎల్లయ్య ముదిరాజ్, మరియు పోచయ్య ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, సంతోష్ ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలు కి ఆర్థిక సహాయం చేసిన చేసిన మిత్రులు..

**రాజంపేట, మే 30, సూర్య మేజర్ న్యూస్ :**
రాజంపేట మండలంలోని శివాయిపల్లి గ్రామానికి చెందిన 2005-06 బ్యాచ్ కు చెందిన స్వప్నకు గురువారం పదవ తరగతి స్నేహ బృందం అధ్వర్యంలో 10, 000/- రూపాయలు ను ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కార్యక్రమంలో మిత్రులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ తన ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని సాయం అందజేసిన మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు..



## ఆలయానికి కుర్చీలు వితరణ చేసిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్

**బిక్కనూర్ మే 30 సూర్య మెజర్ న్యూస్:**
మండల కేంద్రం శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయంలో అన్న ప్రసాద కేంద్రంలో భక్తుల సౌకర్యార్థం గురువారం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి 6 టేబుల్, 24 కుర్చీలు వితరణ చేశారు. ఈ సందర్భంగా పురం రాజమౌళి మాట్లాడుతూ సిద్ధి రామేశ్వర ఆలయానికి భక్తుల తాకిడి పెరిగినందున తనవంతుగా కుర్చీలను వితరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అందే మహేందర్రెడ్డి, నాయకులు తాటిపాముల లింబాద్రి, మాజీ సర్పంచులు నరసింహారెడ్డి, మహిపాల్ రెడ్డి, సుదర్శన్, నీల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## తెరవే ఆధ్వర్యంలో మూడు పుస్తకాల అవిష్కరణ



**కామారెడ్డి, సూర్య మెజర్ న్యూస్, మే 30 :**
గఫర్ శిక్షక్ జన్మదిన సందర్భంగా తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో జూన్ ఒకటో తేదీ శనివారం రోజున సాయంత్రం 5 గంటలకు కర్షక బీడీ కళాశాలలో మూడు పుస్తకాలు అహిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రచయితల వేదిక ప్రతినిధులు సమావేశంలో తెలియ జేశారు. రచన యుద్దగీతం కాశ నరసయ్య రచన చిత్రాలపై పద్యాలూ స్పందన ఎన్నిల ముచ్చట్లు ఆధ్వర్యంలో కవితా సంకలనం ఆవిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు ..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీవేత్త అక్షర వెలుగు నీటి నిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాస్, ప్రముఖ సామాజిక వేత్త సాహితీ పోషకులు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి ముఖ్య విశిష్ట అతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. సాహితీవేత్తల అభిమానులు సకాలంలో హాజరుకావాలని ఈ కార్యక్రమాన్ని సంబంధించిన కరపత్రాలు సమావేశంలో అ విస్కరిస్తారు . ఈ ప్రతినిధుల సమావేశంలో తెలంగాణ రచయితల వేదిక బాధ్యులు గంగా ప్రసాద్, చంద్రకాంత్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎస్. ఇ ని కోరిన మాజీ జెడ్పిటిసి.

**సదాశివనగర్, మే 30, సూర్య మేజర్ న్యూస్ :**
ఉమ్మడి సదాశివనగర్ మండలంలో వర్షాకాలం ఆరంభంలో ఏర్పడే చిన్న చిన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా సిబ్బందిని ఆదేశించాలని కామారెడ్డి విద్యుత్ సూపర్డెంట్ ఇంజనీర్ రమేష్ బాబును గురువారం కలిసి ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.ఎస్ ఈ ని శాలువాతో సన్మానించారు. గాలి దుమారానికి విద్యుత్తు లైన్లో అంతరాయం ఏర్పడుతుందని వాటిని వెంటనే సిబ్బంది మరమత్తులు చేయవలసి ఉన్న కొంతమంది నిర్లక్ష్యం వల్ల మీ శాఖకి చెడ్డ పేరు వస్తుందని వారిని సరి అయిన విధంగా పనులు చేయించి రైతులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రామారెడ్డి మండలం మోషన్ పూర్ గ్రామంలో గత నాలుగు రోజులుగా విద్యుత్ ఎస్ ఎస్ టు ట్రాన్స్ పార్మర్ పని చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వేసిన తుకలు ఎండిపోతున్నాయని ఆయన వివరించారు. అదే గ్రామానికి చెందిన దత్తు అనే రైతు నుఎస్ ఈ గారికి పరిచయం చేసి సమస్యను వివరించారు. అలాగే సదాశివ నగర్ ధర్మారావుపేట్ బొంపల్లి, యాచారం గ్రామంలో సమస్యలను వెంటనే సరిష్కరించి విధంగా చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారికి విన్నవించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యుత్కు ఎలాంటి ఇబ్బందులు లేవని స్థానికంగా ఏర్పడే



తాత్కాలిక సమస్యల వల్ల అంతరాయం ఏర్పడుతుందని పైనుంచి విద్యుత్తు సక్రమంగా సరఫరా అవుతుందన్నారు. వెంటనే రామారెడ్డి మండలం విద్యుత్ ఎఇకి పోన్ చేసి మోషంపూర్ గ్రామ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అంతేకాకుండా ఎక్కడ సమస్య వచ్చినా తక్షణమే పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన హామీ ఇచ్చారు. అంతరాయం కలిగిన తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే తక్షణమే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.